క్లుప్తంగా

ఆయకట్టు చెరువులను గుర్తించాలి



మాట్లాడుతున్న రవిచంద్ర

పాతపట్నం: గ్రామ రెవెన్యూ పరిధిలోని చెరువులు, ఊట చెరువులు, చెక్ డామ్‌లను గుర్తించి యాప్‌లలో నమోదు చేయాలని తహసీల్దార్ కె.రవిచంద్ర అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో చెరువులు, చెక్ డామ్‌లపై వీర్వోలకు శుక్రవారం ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామంలో ఉన్న నీటి వనరులను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని సూచించిందన్నారు. ఈ మేరకు ప్రతి వీఆర్వో తమ పరిధిలోని చెరువులను గుర్తించాలన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు, ఆయకట్టు దిగువ ఉన్న భూములను నమోదు చేయాలన్నారు. ఏఎస్‌వో బాలరాజు, వీర్వోలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానం



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మి

పొందూరు: పొందూరు పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర్మానం చేశామని సర్పంచ్ రేగిడి లక్ష్మి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వీధి కుక్కల నియంత్రణ, సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో టాయ్‌లెట్‌ల నిర్మాణం, పలు వీధుల్లో రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే జనరంజక పాలన



ముక్తాపురంలో ప్రజలతో మాట్లాడుతున్న శ్రీకాంత్

మెళియాపుట్టి: ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. ముక్తాపురం గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ ఆదినాయుడు, వ్యవసాయసలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు, సర్పంచ్‌లు గణేష్ ప్రధాన్, బోసి రామారావు, గవిరేసు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



విఠల్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: స్థానిక శ్రీరామనగర్-3కి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు విఠల్ ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబాన్ని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ కన్వీనర్ ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం పరామర్శించారు. మృతుని భార్య సుధ, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే నరసన్నపేట మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు గొద్దు చిట్టిబాబు కుటుంబాన్ని కూడా పరామర్శించారు. చిట్టిబాబు తల్లి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, సదాశివుని కృష్ణ, రాంజీ ఉన్నారు.

పశువులకు కృత్రిమ గర్భాధారణ



మాట్లాడుతున్న ఏడీ కరుణాకరరావు

పాతపట్నం: లింగనిర్ధారిత వీర్యంతో పశువులకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో చేపడతామని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు మంచు కరుణాకరరావు అన్నారు. స్థానిక పశుసంవర్ధకశాఖ ఏడీ కార్యాలయంలో పశువైద్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. లింగనిర్ధారిత వీర్యంతో 99 శాతం ఆడ దూడలే పుడతాయన్నారు. వీటికి రోజుకు 18 లీటర్ల పాలు ఇచ్చే సామర్థ్యం ఉంటుందన్నారు .మొదటిసారి వేసిన డోస్ వల్ల పశువులు చూలు కట్టకపోతే రెండోడోసు ఉచితంగా వేస్తామన్నారు. మొబైల్ వాహనం అన్ని గ్రామాలు తిరిగేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పశు వైద్యులు పి.అనిల్‌కుమార్, కె.మౌనిక, హరీష్, పాతపట్నం, మెళియాపుట్టి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బూర్జ: మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- సామాజిక సాధికార యాత్రపై సమీక్ష



సరుబుజ్జిలి: మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

బూర్జ: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి దూసుకుపోతోందన్నారు. మదనాపురం గ్రామంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఈ నెల ఏడో తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఆమదాలవలసలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్ నిజమైన లీడర్ అన్నారు. గడప వద్దకే మంచి పాలన తీసుకొచ్చి ఆయన దేశంలోనే అత్యుత్తమ సీఎంగా చరిత్ర సృష్టించారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరువ చేయడానికి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ఉందనే విశ్వాసాన్ని ప్రజల్లో నింపారన్నారు. గ్రామ వలంటీర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మంచి సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాకే జమ చేస్తున్నారన్నారు. బస్సు యాత్రకు నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 40 వేల మంది తరలివచ్చేలా కృషి చేయాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలకు ఇప్పటి నుంచే శంఖరావం పూరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు పాల్గొన్నారు.

విజయశంఖారావం మోగించాలి

సరుబుజ్జిలి: అందరూ కలసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ శంఖారావం మోగించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. సామాజిక సాధికారిత బస్సు యాత్ర సన్నాహక సమావేశం శుక్రవారం మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల సాధికారత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతేనన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఆయన కట్టుబడి ఉన్నారన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి జగన్ అన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని చేరువ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా నూతన వైద్యకళాశాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం అనేకమంది ఉద్యమాలు చేశారని.. అయితే వారి ఆశలను సీఎం జగన్ మాత్రమే నెరవేర్చారని వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఏడో తేదీన ఆమదాలవలస నియోజకవర్గకేంద్రంలో జరగనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్రరు. సమావేశంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి చాందిని, పార్టీ జిల్లా కార్యదర్శి బాన్న రాము, జెసీఎస్ కన్వీనర్ అత్తులూరి రవికాంత్ , నాయకులు వెంకటసూర్య, ఇల్లాకుల సూర్యప్రకాశరావు, బొడ్డేపల్లి హరి, చామంతి పాల్గొన్నారు.

పింఛనర్లకు కరువు భత్యం విడుదలపై హర్షం



పింఛనర్లకు నేత్ర పరీక్షలు చేస్తున్న దృశ్యం

నరసన్నపేట: ప్రభుత్వ పింఛన్‌దారులకు 3.64 శాతం కరువు భత్యం ప్రకటించడంపై నరసన్నపేట పెన్షనర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. స్థానిక కోవెల వీధిలోని పెన్షనర్ల సంఘ భవనంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ప్రభాకరరావు, బి.మోహనరావులు మాట్లాడుతూ.. డిసెంబర్ 17న పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి అవసరమైన నిధుల సేకరణకు దాతలు వితరణ చేయాలని కోరగా పలువురు సభ్యులు వెంటనే రూ. 10 వేల వరకూ వితరణ చేశారు. విజయనగరానికి చెందిన ఓ ప్రైవేటు కంటి ఆస్పత్రి సిబ్బంది నేత్ర పరీక్షలు చేశారు.

పొందూరు మండలంలో ముగిసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష'




పొందూరు: రోగులకు మందులు అందజేస్తున్న నాయకులు

పొందూరు: మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. మలకాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాడివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని 10,500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు జరి మందులను అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, మండల జేసీఎస్ కన్వీనర్ బాడాన వెంకటకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బండారు ప్రతాప్‌కుమార్, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, ఉపసర్పంచ్ అనకాపలి సత్తిబాబు, ఎంపీడీవో సీపాన హరిహరరావు, వైద్యులు సాగరిక, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ప్రభుత్వ వైద్యం

కొత్తూరు: ప్రజల వద్దకే వైద్యాన్ని చేరువ చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పొనుటూరు గ్రామంలోజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలు, గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్‌వెల్త్ కేంద్రాల నిర్మాణం చేపట్టారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి రేకు ఇల్లు దగ్ధం



పాతపట్నం ఎస్సీ వీధిలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు వ్యాపిస్తున్న దృశ్యం

పాతపట్నం: మేజర్ పంచాయతీ ఎస్సీ వీధిలో శుక్రవారం గ్యాస్ సిలిండర్ పేలి ఓ ఇల్లు కాలిపోయింది. ఎస్సీ వీధికి చెందిన బెనియా నీలమణి రేకు ఇంట్లో శుక్రవారం రాత్రి 6.30 సమయంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేరు. గ్యాస్ లీకై పోవడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చిందని, పేలుడు ధాటికి రేకులు సైతం బయటకు ఎగిరి పడ్డాయని స్థానికులు తెలిపారు. మంటలు వ్యాపించడంతో స్థానికులు అధికారులకు విషయం చెప్పారు. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న రూ.50 వేలు, ఇంటి డాక్యుమెంట్లు, దుస్తులు కాలిబూడిదయ్యాయి. టెక్కలి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎస్ఐ మహమ్మద్ యాసీన్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

'ప్రతి ధాన్యం గింజ కొంటాం'



ట్రాక్టర్లకు జీపీఎస్ చేయిస్తున్న డీఎం శ్రీనివాస్

జలుమూరు: ఈ-క్రాప్, ఈ-కేవైసీ ఆధారంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని సివిల్ సప్లయ్ డీఎం కె.శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి పాగోడు రైతు భరోసా కేంద్రంలో రైతులు, ట్రాక్టర్ల యజమానులు, వ్యవసాయ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. రైతులు ఇబ్బంది పడకుండా వారు పండించిన ధాన్యాన్ని వారి పరిధిలోని మిల్లులకు తరలించుకోవచ్చని తెలిపారు. కల్లాల్లో ఉన్న ధాన్యం తేమ శాతం సాంకేతిక సిబ్బంది చూసిన తర్వాత మిల్లుకు తరలిస్తే అక్కడ సిబ్బంది తేమ శాతం చూసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు, ట్రాక్టర్ల యజమానులు డీఎం దృష్టికి తెచ్చారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు బయోమెట్రిక్ వేసే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది 5.40 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అంచనాలు ఇచ్చామన్నారు.

మూసివేసిన పాఠశాలలపై సర్వే



పాఠశాలల వివరాలు తెలుసుకుంటున్న కోటిబాబు

కొత్తూరు: కొత్తూరు మండలంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గతంలో పనిచేసి మూసివేతకు గురైన పాఠశాలలపై సర్వే చేస్తున్నట్లు సీతంపేట ఐటీడీఏ పీఎంఆర్‌సీ ఏఎంవో పి.కోటిబాబు అన్నారు. శుక్రవారం పుల్లలగూడ, ఉల్లిమానుగూడ, ఎగువమల్లెలుగూడ, దిగువమల్లెలుగూడ తదితర గిరిజన గ్రామాల్లోని జీపీఎస్ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలు ఎందుకు మూసివేశారు, తరువాత అక్కడి పిల్లలు విద్యాభివృద్ధి ఎక్కడ జరుగుతుంది, తదుపరి పాఠశాలలను తెరిపించేందుకు చేపట్టాల్సిన చర్యలు, పాఠశాలలు తెరిస్తే విద్యార్థులు వస్తారా? రారా? అనే అంశాలపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. పీవోకు నివేదిక ఇస్తామన్నారు. గొట్టిపల్లి పాఠశాల హెచ్‌ఎం, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తురకపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఎల్.ఎన్.పేట: తురకపేట గ్రామ సచివాలయం పరిధిలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం రెండు ప్రారంభమయ్యే కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొంటారన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోని దబ్బపాడు, తురకపేట, కృష్ణాపురం, సుమంతాపురం గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి

హిరమండలం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని వాటికోసం యువత దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బి.మురళీ మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గడిచిన నెలలో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబి లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ తొమ్మిదో తేదీలోగా ఆయా బీఎల్‌వోలకు తెలియజేయాలన్నారు. ఈ నెల 4 ,5 డిసెంబర్ 2, 3 తేదీల్లో కొత్త ఓటర్లు చేర్పించేందుకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తామన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేసి..



ఎల్.ఎన్.పేట: రాజారావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు రోహిణి

ఎల్.ఎన్.పేట: ముంగెన్నపాడు గ్రామానికి చెందిన రావాడ రాజారావు అనారోగ్యంతో చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. ఈ నెలకు మంజూరైన వృద్ధాప్య పింఛన్‌ను గ్రామ వలంటీరు బత్తిలి రోహిణి శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి రాజారావుకు అందజేసి ఆదర్శంగా నిలిచారు.

ఆమదాలవలస రూరల్: తోటాడ గ్రామ సచివాలయానికి చెందిన కస్తూరి భద్రయ్య అనారోగ్యంతో విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామ వలంటీర్ తాంద్ర సౌభాగ్య అక్కడకు వెళ్లి పింఛన్ డబ్బులను అందజేశారు.

ఉద్యోగులకు సత్కారం



సత్కారం పొందిన ఉద్యోగులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యోగులకు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభినందించారు. పొనుటూరు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాల నిర్వాహణలో పాల్గొన్న డాక్టర్లు, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ సచివాలయ ఉద్యోగులను సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కురిగాం, మెట్టూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సురేంద్ర, తేజేశ్వరి, కంటి వైద్యుడు ఇప్పిలి జానకీరామయ్య, పొనుటూరు సర్పంచ్ ఎద్దు చామంతమ్మ, జేఎస్‌సీ కన్వీనర్ గండివలస ఆనందరావు పాల్గొన్నారు.

సంక్షేమమే సీఎం జగన్ అజెండా



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- దీర్ఘాశిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పోలాకి: ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. దీర్ఘాశి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఇంటికి వెళ్లినా జగనన్న తమకు మేలుచేశారనే మాటతప్ప.. ఎక్కడా రాజకీయం చేసి రావాల్సిన పథకాలను నిలిపి వేశారని ఎవరూ చెప్పటం లేదన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విపక్షాలకు ప్రజల మద్దతులేదని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని కృష్ణదాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, స్థానిక సర్పంచ్ మెండ సుమంగళి, ఎంపీటీసీ సభ్యురాలు పాగోటి నీరజ, పార్టీ నాయకులు పాగోటి అప్పారావునాయుడు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సీఎం జగన్‌కు గుర్తింపు



లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- కడుములో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఎల్.ఎన్.పేట (కొత్తూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొత్తూరు మండలం కడుము గ్రామ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి అక్కడి ముఖ్యమంత్రులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, కుల, చేతి వృత్తుల వారితోపాటు అందరికీ ప్రాధాన్యం ఇచ్చేలా పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమాన్ని ఓర్వలేని టీడీపీ నాయకులు లేనిపోనివి మాట్లాడుతున్నారని.. వీటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. తొలుత గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, చింతాడ సూర్యనారాయణ, సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, బి.అప్పలస్వామి, పి.గోపాల్, సర్పంచ్ జి.రామారావు, తవుడు, వి.ధర్మారావు ఉన్నారు.

విద్యార్థుల సామర్థ్యంపై పరీక్ష



హిరమండలంలో పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈవో షణ్ముఖరావు

హిరమండలం: మండలంలో ఎచీవ్‌మెంట్ పరీక్షలకు 611 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో-2 టి.షణ్ముఖరావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకు 3, 6, 9 తరగతులకు చెందిన విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించారు. మండలంలో 20 కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్షలను ఎంఈవో పరిశీలించారు.

సరుబుజ్జిలి: విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకొనేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని ఎంఈవో డి.బాలరాజు తెలిపారు. మండలంలో పలు పాఠశాలల్లో పరీక్ష నిర్వహించారు. సీఎంఆర్టీ బెండి చిన్నారావు పరిశీలించారు.

సారవకోట: మండలంలోని 19 పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షల్లో 471 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో ఎంవీ రమణ తెలిపారు. పరీక్షలను ఎంఈవో-2 భూలక్ష్మితో కలిసి సారవకోట, అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలో పరీక్షలను పరిశీలించారు.

సంక్షిప్తంగా..

ముసాయిదా ఓటర్ల జాబితాపై ప్రత్యేక పరిశీలన



మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

ఆమదాలవలస రూరల్: ముసాయిదా ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలని ఆర్డీవో సీహెచ్ రంగయ్య అన్నారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి బీఎల్వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు ఉన్నా సరిచేయాలని బీఎల్వోలకు సూచించారు. ఈ నెల 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు ఉన్నా సరిచేయాలని ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తులను ఫారం-6 ద్వారా నమోదు చేయాలన్నారు. తహసీల్దార్లు రమణరావు, ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి తహసీల్దార్ అమర్‌నాథ్, ఎన్నికల డీటీ మురళీధర్‌నాయక్ పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

మెళియాపుట్టి: పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన బోయిన హరనాథ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈయన వైఎస్సార్ బీమా పాలసీదారు. దీంతో తక్షణ సాయంగా పది వేల రూపాయలు మంజూరైంది. ఈ మొత్తాన్ని అతని కుటుంబ సభ్యులకు కార్యదర్శి చింతల అప్పారావు, శ్రీధర్, తేజారావు, రుషి శుక్రవారం అందజేశారు.

వోబీసీలో చేర్చాలని వినతి

సరుబుజ్జిలి: సొండి కులస్తులను వోబీసీ జాబితాలో చేర్చాలని ఏపీ సొండి కుల సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు మొగిలిపురి వెంకటరమణయ్య కోరారు. ఈ మేరకు సొండి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రంలో స్పీకర్ తమ్మినేని సీతారాంను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం ఉపాధ్యక్షుడు కదంబం చంద్రరావు, గురునాథరావు, శ్యామసుందరరావు, ఈశ్వరరావు, ఉమామహేశ్వరరావు, నారాయణరావు ఉన్నారు.